క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

గుర్రంపోడు : మండలకేంద్రంలో 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువరాం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటిరెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం అభ్యాగులకు అండగా నిలుస్తుందని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తెరాటిగూడెం గ్రామంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించే కోలాట కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు విజేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బల్గూరి నగేష్‌గౌడ్, కిరణ్ , మోపూరి వెంకన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

నాగార్జునసాగర్ : బాలికలు తమ ఎదుగుదలకు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గౌసియాబేగం సూచించారు. నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం ‘బేటీబచావో, బేటీపడావో’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిత్యం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలలకు హాజరైతే అలసిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ సుధారాణి, అంగన్‌వాడీ వర్కర్లు సుదర్శనమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్‌పాస్ మేళా

నాగార్జునసాగర్ : నందికొండలోని హిల్ కాలనీ, పైలాన్ బస్టాండుల వద్ద వికలాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూషారెడ్డి తెలిపారు. ఈ మేళాకు వికలాంగులు హాజరై బస్‌పాస్‌లను తీసుకోవాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ చిన్నది, పెద్దది రెండు జిరాక్స్ కాపీలు, ఆధార్‌కార్డు, ఒక ఫొటోతో హాజరుకావాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతి

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలంలోని కన్నెకల్‌లో పీర్ల పండుగ నిర్వహించే స్థలంలో ఎలాంటి పనులు చేపటొద్దని కోరుతూ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో గురువారం ముస్లిం నాయకులు తహసీల్దార్ అర్చనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, ఖలీల్, సయ్యద్ మాజీద్, సలీం, జాని, శంషాద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్‌టీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమావత్ స్వామినాయక్ అన్నారు. మండలంలోని సఫావత్‌తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీకి బీరువా బహూకరణ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకుడు కొంపల్లి ప్రాథికోన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, గారపాటి విజయభారతి సహకారంతో రూ.10వేల విలువ చేసే బీరువాను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్టెబోయిన సైదయ్య, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎరనాగుల సైదులు, మోతీలాల్, సంఘం నాయకులు బాలకృష్ణ, నరేషాచారి, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

మిర్యాలగూడ : ఇటీవల బీసీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే అవార్డు అందుకున్న ఆర్డీఓ కార్యాలయ ఉద్యోగి తుమ్మరుగోటి కల్పనను గురువారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రాధా, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులు, పి.కల్పన, సయ్యద్ జమాల్, మౌలాన, రాములమ్మ, సుజాత, హారిక, అఖిల్, రాజేష్, సత్య, యాకుబ్, భిక్షం, స్వాతి పాల్గొన్నారు.

కార్మికుల దీక్షకు బీఎల్‌ఆర్ మద్దతు


దీక్షకు మద్దతు తెలుపుతున్న బీఎల్‌ఆర్

మిర్యాలగూడ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మిర్యాలగూడ మండలంలోని మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్‌ఆర్ గురువారం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఉన్నారు.

ఆదర్శనీయుడు వివేకానందుడు

- ఘనంగా స్వామి వివేకానంద జయంతి
- నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, నాయకులు
- పలు చోట్ల రక్తదాన శిబిరాల ఏర్పాటు, రోగులకు పండ్లు పంపిణీ


హాలియాలో వివేకానందుడి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భగత్


మిర్యాలగూడ : వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హాలియా : యువత వివేకానందుడి అడుగుజాడల్లో పయనించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హాలియా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ గాంధీనాయక్, హాలియా, నిడమనూరు, త్రిపురారం మండలాల ఎస్‌ఐలు క్రాంతికుమార్, శోభన్‌బాబు, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు లింగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కౌన్సిలర్లు ఉన్నారు. స్థానిక ఎంసీఎం డిగ్రీ కళాశాల, ఆల్ఫా జూనియర్ కళాశాలల్లో జాతీయ సేవా పథకంలో భాగంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి కళాశాల ప్రిన్స్‌పాల్ కుకుడాల మంజులత పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అదే విధంగా స్థానిక ఆకాంక్ష స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దేవరకొండ : మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. గురువారం ఆలిండియా సమతా సైనిక్‌దళ్ నియోజకవర్గ కన్వీనర్ ధర్మపురం శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఛత్రపతి శివాజీ తల్లి జిజియాబాయి, స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా జైభీమ్ నినాదం ఇచ్చిన హరిదాస్ వర్థంతిని గుర్తు చేసుకున్నారు. అలాగే స్పోర్ట్స్ అసోసియేషన్, బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వెంకటయ్య, ఆంజనేయులు, శైలజ, సంపూర్ణ, ముత్యాలు, నాగేశ్వర్‌రావు, అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వీటి, మాహేశ్వర్, రాజ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, కృష్ణ కిశోర్, సలీం, భాస్కర్ పాల్గొన్నారు.

డిండి : స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో డిండి పట్టణ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు రోజుల నుంచి మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ వారి సౌజన్యంతో నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, రాష్ట్ర నాయకులు లాలూనాయక్, ఎంపీటీసీ ఏటి.రాధిక, రమేశ్, సంతోష్, గాయాల రాఘవేంద్ర, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను మిర్యాలగూడ మండలం ఉట్లపల్లిలో వివేకానంద యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం సహ వ్యవస్థాపకుడు నాగరాజు, ఆర్గనైజేషన్ సభ్యులు బ్రహ్మచారి, ఆనంద్, నాగేంద్రబాబు, సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు శ్రీనివాస్‌రావు, కోటిరెడ్డి, మస్తాన్‌రావు, హన్మంతరావు, వెంకట్, దశరథ ,శేఖర్, రవి పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: స్వామి వివేకానంద జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టూటౌన్ సీఐ నిగిడాల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అంతకు ముందు వివేనానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే ఆలగడపలో వివేకానంద చిత్రపటానికి ఆగ్రోస్ చైర్మన విజసింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌ఐ జి.వెంకటేశ్వర్లు, చైర్మన్ రామకృష్ణ, నాయకులు శ్రీనివాస్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, వివేకానంద నిర్వాహకులు ఆనందం, రవి, రాజు, సబిత, జ్యోతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్‌ఐ రామ్మూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వివేకానందుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్బాస్‌అలీ, ఎస్‌ఎంసీ చైర్మన్ కత్తులేటి శ్రీనివాస్, ఉపాధ్యాయురాళ్లు చంద్రకళ, లలిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


దేవరకొండ : వివేకానంద, జిజియాబాయ్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


పెద్దవూర : రక్తదానం చేస్తున్న యువకులు

చింతపల్లి : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, నగేశ్, మహేశ్, శ్రీనివాస్, వెంకటరమణ, చెన్నయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : స్వామి వివేకానంద జయంతిని కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే గుమ్మడివెల్లిలో జనచైతన్య యువజన మండలి ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు సిహెచ్. శ్రీనివాసులు, సముద్రాల శ్రీనయ్య, వెంకటేశ్వర్లు, కొర్ర లోక్యానాయక్, నల్ల నర్సింహా, శ్రీపతిరావు, కళమ్మ, చంద్రయ్య, జగదీష్, జనార్దన్‌రెడ్డి, ఎబినేజర్, ఉమా మహేశ్వరి, సరస్వతి, నీరజ, నాగేంద్రమ్మ, మంజుల, సీతారాం, దయాకర్, సైదయ్య, నాగరాజు, సైదానాయక్, జనచైతన్య నాయకులు శంకర్, ఫయాజ్, నాగరాజు, బచ్చనశ్రీను, శ్రావణ్ పాల్గొన్నారు.

పెద్దవూర : జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాగర్ సీఐ కె.నాగరాజు, పెద్దవూర ఎస్‌ఐ పచ్చిపాల పరమేశ్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండల కేంద్రంలో వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం వివేకానందుడి 160వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో యువజన సేవా సంఘం అంజిరెడ్డి, శ్రీనివాస్, నాగార్జునచారి, యాదగిరి, సతీష్ పాల్గొన్నారు.


డిండిలో..


చింతపల్లిలో..


కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..


మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న సీఐ నిగిడాల సురేష్

అభివృద్ధి పనుల్లో ముందంజ

అడవిదేవులపల్లి : అభివృద్ధి పనుల్లో మండలాన్ని ముందంజలో ఉందని ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ప్రభుత్వ పథకాలు ప్రతి అందేలా చూడాలన్నారు. ఈ నెల 18నుచి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి, ఎంపీడీఓమహ్మద్ మసూద్ షరీఫ్, ఎంపీఓ లలిత, డాక్టర్ ఉపేందర్, లేబర్ ఆఫీసర్ కె.మంజుల, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఆఫీసర్ రమణి, సర్పంచ్‌లు కొత్త మర్రెడ్డి, బాలునాయక్ పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

హాలియా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మెడికల్ ఆఫీసర్ బోసు మేనేజర్, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు ఉన్నారు.

బహుమతుల ప్రదానం

మిర్యాలగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని వెంకటేశ్వరస్వామి సమీపంలో వాసవి వనిత క్లబ్, కుసుమాంబల ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ భవాని, నమ్రతారెడ్డి, శారద శ్రీనివాసులు వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు రీజియన్ చైర్మన్ రాయపూడి భవాని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహా, వెంకట్‌రెడ్డి, రంగయ్య, ఉమాశేఖర్, రమాదేవి, అనిత, లక్ష్మీ, ఉషబాల, పద్మావతి, శ్రీదేవి, విమల పాల్గొన్నారు.

ప్రసాద్‌రావుకు నివాళి

హాలియా : మున్సిపాలిటీ పట్టణానికి చెందిన చెరుకూరి ప్రసాద్‌రావు ప్రథమ వర్ధంతిని గురువారం పట్టణంలోని లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై చెరుకూరి ప్రసాద్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీపీలు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని గ్రామాలకు మహర్దశ వచ్చిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ‘మనఊరు– మనప్రభుత్వం– మనపథకాలు’ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండల పరిధిలోని వెంకట్‌తండాలో రూ.20లక్షలు, పాత్లావత్ తండాలో రూ.20లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీఓ శర్మ, వైస్ ఎంపీపీ సుభాష్, శిరందాసు కృష్ణయ్య, సర్పంచ్‌లు సేనావత్ గిమ్లా బాల్యానాయక్, పద్మదస్రు, శ్రీనునాయక్, బాలాజీ, పుల్లయ్య, నాగవరం ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

రక్తదానంతో ఆరోగ్య ప్రయోజనాలు


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మిర్యాలగూడ డీఎస్పీ వెంకటేశ్వర్లు

నాగార్జునసాగర్ : రక్తదానంతో పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్వామి వివేకానంద జయంతి యువజనదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆస్పత్రిలో సాగర్ పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఒక వ్యక్తి రక్తదానంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. కొత్తరక్తకణాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్‌ఐ రాంబాబు, వైస్ చైర్మన్ బిన్ని, కౌన్సిలర్ రామకృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు రాంబాబు, మోహన్‌నాయక్ విక్రం పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై యువత ప్రభావం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా బాగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మిర్యాలగూడ రూరల్ సీ నర్సింహులు, ఎస్‌ఐ నరేష్, ఏఎస్‌ఐ యాదగిరి, రమేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జీవితంలో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కొండమల్లేపల్లి సీఐ రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ వీరబాబు, ప్రధానోపాధ్యాయులు మల్లేష్, శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జంగాల కాలనీలో సమస్యల పరిశీలన

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామ పరిధిలోని జంగాల, కొత్త కాలనీల్లో నెలకొన్న సమస్యలను గురువారం మండల అధికారులు పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి గ్రామ సమస్యల పరిష్కారానికి ఇటీవల అవంతీపురం నుంచి మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో మండల అధికారులు ఆయా కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తాము తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పెన్షన్లు అందడంలేదని అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు తీసుకుంటామని, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మౌనిక, ఎంపీఓ వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, శైలజ, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.


సమస్యలను తెలుసుకుంటున్న అధికారులు

క్రీడాకారిణికి అభినందన

పెద్దవూర: జాతీయ స్థాయి క్రికెట్ అండర్–17 పోటీలకు ఎంపికైన మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి స్రవంతిని పెద్దవూర ఎస్‌ఐ పచ్చిపాల పరమేశ్ అభినందించారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్డుపల్లి స్రవంతికి క్రికెట్ క్రీడాకారుడైన తండ్రి బొడ్డుపల్లి శ్రీను నిత్యం కోచింగ్ ఇస్తూ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యేలా చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రతిరోజు మామూలు షూతో ప్రాక్టీస్ చేస్తున్న స్రవంతిని చూసి మండల కేంద్రానికి చెందిన బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ షూను ఎస్‌ఐ పరమేష్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు నడ్డి శంకర్, బొడ్డుపల్లి శ్రీను, సురభి పాల్గొన్నారు.


స్రవంతికి షూస్ అందజేస్తున్న ఎస్‌ఐ పరమేశ్

నిరుపేదలకు సాయం అభినందనీయం

హాలియా : నిరుపేదలకు దాతలు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతి అన్నారు. స్వామి వివేకానంద జయంత్యుత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని నాయుడుపాలెంలో దాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నామిరెడ్డి సులోచన సౌజన్యంతో ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులు, చీరలను నిరుపేదలకు పంపిణీ చేసి మాట్లాడారు. వెంకన్న, పురుషోత్తం యాదవ్, ఉపాధ్యాయులు సైదులురావు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గుర్రంపోడు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. అనంతరం ఎల్లమోనిగూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, చంద్రశేఖర్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ వెంకన్న, ఉపాధ్యక్షుడు రవి, యువజన మండల అధ్యక్షుడు పృధ్వీరాజ్, సర్పంచ్‌లు కవితా వెంకటయ్య, చక్రవర్తి, భాస్కర్, అనితా సైదులు, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, దొటి చంద్రమౌళి, నాగరాజు పాల్గొన్నారు.


గుర్రంపోడులో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

చదువుతో పేదరికాన్ని జయించవచ్చు

పెద్దవూర : చదువుతో పేదరికాన్ని జయించవచ్చాని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండలంలోని తుమ్మచెట్టు స్టేజీ డివైన్ మెర్సీ పాఠశాలలో కిడ్స్ పార్క్‌ను ప్రారంభించి మాట్లాడారు. చదువుకు నోచుకోని మారుమూల గిరిజన తండాలలో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి విద్యార్థులను అక్కున చేర్చుకుని విద్యాబోధన చేస్తున్న డివైన్ మెర్సీ పాఠశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర 5వ సీనియర్ నెట్‌బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హెర్మన్‌రాజ్, ఎంఈఓ బాలునాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, రవినాయక్, శ్రీనివాస్‌రెడ్డి, బషీర్, మునిరెడ్డి, ఎండీ.హైమద్‌అలీ, సైదులు, శ్రీకర్‌నాయక్, భాస్కర్, మల్లిఖార్జున్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

గ్రామ స్థాయి నుంచి పోరాటం

త్రిపురారం : మిర్యాలగూడను నూతన జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించేలా ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయి నుంచి ఉద్యమం చేయాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి జిల్లా నాయకులు చేగుండి మురళీయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మిర్యాలగూడ జిల్లా కావడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, దామోదర్ ఉన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

దేవరకొండ : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ఇండియా కబడ్డీ కోచ్ జగ్‌మోహన్‌లు అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ గురువారం ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకొని తద్వారా జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. దేవరకొండ ప్రాంత క్రీడాకారులకు అసోసియేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, ఎంఈఓ మాత్రునాయక్, వాసుదేవరావు, తాళ్ల శ్రీధర్‌గౌడ్, కృష్ణకిషోర్, ఉమామహేశ్వర్, తాళ్ల సురేష్, రాపోలు నిరంజన్, చంద్రయ్య పాల్గొన్నారు.


పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు నిర్వహించి సాంస్కృతికి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

– సాక్షి,నెట్‌వర్క్


హాలియా : సంబరాల్లో పాల్గొన్న టైం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు


నాగార్జున సాగర్ : డీఏవీ పాఠశాలలో నిర్వహించిన భోగి వేడుకల్లో పాల్గొన్న జెన్‌కో సీఈ


మిర్యాలగూడ అర్బన్ : డౌహిల్ హైస్కూల్లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి

మిర్యాలగూడ : నిత్యం పేద ప్రజల చైతన్యం కోసం కృషిచేసిన వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్ అని ప్రధానోపాధ్యాయురాలు మంగళ అన్నారు. గురువారం సాహితివేత్త అలిశెట్టి ప్రభాకర్ జయంతిని వేములపల్లి మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి బాధ్యులు గుడిపాటి కోటయ్య, సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు నల్లమేకల వెంకయ్య, ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, విజయనిర్మల, నాగరాజు, వీరయ్య పాల్గొన్నారు.